సాక్షి రంగారెడ్డి

గురువారం । 11 । మే । 2023



భట్టి యాత్ర ఆదరణ

సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పాదయాత్రకు బుధవారం పహాడీషరీఫ్ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు నీరాజనం పలికారు. 8లో▸



ప్రభుత్వ కృషి భేష్

రాష్ట్రంలో మహిళాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు భేషుగ్గా ఉన్నాయని ఉత్తరప్రదేశ్ బ్యాంక్ అధికారులు కితాబిచ్చారు. 8లో▸

వ్యవసాయ చట్టాలపై శిక్షణ నేడు

సాక్షి, సిటీబ్యూరో: తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్‌కు చెందిన పారాలీగల్ వలంటీర్లకు వ్యవసాయ చట్టాలు, రైతు సంక్షేమ పథకాలపై గురువారం అవగాహన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనుంది. నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లాతో కలిసి మేడ్చల్– మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేటలోని జస్టిస్ సిటీలో శిబిరం నిర్వహించనున్నారు.

న్యూస్‌రీల్

ధర్మభిక్షమే స్ఫూర్తి



అబ్దుల్లాపూర్‌మెట్‌లో ధర్మభిక్షం విగ్రహానికి నివాళులర్పిస్తున్న రవికుమార్‌గౌడ్

అబ్దుల్లాపూర్‌మెట్: గీత కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన పల్లె రవికుమార్‌గౌడ్ బాధ్యతల స్వీకరణ సందర్భంగా మండల కేంద్రంలోని కామ్రేడ్ ధర్మ భిక్షంగౌడ్, అంబేడ్కర్, జగ్జీవన్‌రాం, లష్కర్‌గూడలోని సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాలకు బుధవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గీత కార్మికుల సంక్షేమానికి అహర్నిశలు పాటుపడిన ధర్మభిక్షం స్ఫూర్తితో ముందుకు సాగుతానని పేర్కొన్నారు. ఆయన వెంట గీత పనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్, రవి, రచయిత కేవీఎల్, నాయకులు పల్లె వినయ్ కుమార్, బబ్బురి దేవేందర్‌గౌడ్, బొమ్మగాని శ్రీనివాస్, సందుల బాలరాజుగౌడ్, మాజీ ఉప సర్పంచ్ తోర్పునూరి ప్రవీణ్ కుమార్ గౌడ్, ఎంపీటీసీలు సాయికుమార్ గౌడ్, భీమ గాని భాస్కర్‌గౌడ్ ఉన్నారు.

పత్తి రైతుకు ‘వెల్ స్పన్’ శిక్షణ



కుమ్మెర గ్రామ రైతులు, నాయకులతో వెల్ స్పన్ ఫౌండేషన్ ప్రతినిధులు

సాక్షి, సిటీబ్యూరో: రంగారెడ్డి జిల్లాలో పత్తి రైతుల జీవనోపాధి మెరుగుపర్చడమే లక్ష్యంగా నగరానికి చెందిన వెల్‌స్పన్ ఫౌండేషన్ (డబ్ల్యూఎఫ్) ఆధ్వర్యంలో బెటర్ కాటన్ ఇనీషియేటివ్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా 91 గ్రామాల్లోని 5,033 మంది రైతులకు ఉపకరించేలా 121 లెర్నింగ్ గ్రూప్ (ఎల్‌జీ)లను ఏర్పాటు చేశామని, విత్తన ఎంపిక, పంట మార్పిడి, ఐపీఎం, ఐఎన్‌ఎం, పెస్ట్ మేనేజ్‌మెంట్ తదితర వ్యవసాయ ప్రక్రియలపై సూచనలు, సలహాలు, శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు బుధవారం చేవెళ్ల మండలం కుమ్మెర గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు.

ఆమనగల్లు సీఐకి ఉత్కృష్ట సేవా పతకం



అవార్డు అందుకున్న సీఐ ఉపేందర్

ఆమనగల్లు:స్థానిక సీఐ జాల ఉపేందర్ కేంద్ర హోంశాఖ నుంచి ఉత్కృష్ట సేవా పతకం అందుకున్నారు. నగరంలోని రవీంద్రభారతిలో బుధవారం హోంమంత్రి మహమూద్ అలీ చేతుల మీదుగా అవార్డు స్వీకరించారు. డీజీపీ అంజన్‌కుమార్, సైబరాబాద్ పోలీసు కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి, షాద్‌నగర్ ఏసీపీ కుషాల్కర్ సీఐని అభినందించారు.

పదిలమే

టెన్త్ ఫలితాల్లో సత్తాచాటిన జిల్లా విద్యార్థులు

- 24 ప్రభుత్వ పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత
- 47 మందికి 10/10 జీపీఏ



జిల్లాలో పరీక్షలకు హాజరైన వారు:	**47,551**
పాసైన వారు:	**41,488**
ఉత్తీర్ణత శాతం:	**87.25**

జిల్లాలో గత ఏడేళ్లలో నమోదైన ఉత్తీర్ణత

సంవత్సరం	విద్యార్థులు	ఉత్తీర్ణులు	ఉత్తీర్ణత శాతం
2015	88,208	61,814	70.10
2016	90,607	74,360	82.09
2017	42,706	36,164	84.68
2018	43,392	37,809	87.13
2019	45,747	42,467	92.83
2022	47,157	42,460	90.04
2023	47,551	41,488	87.25



వర్ష వైష్ణవి 10/10



కె.శ్రీనిధి 10/10



ఎస్.రిషిత 10/10



శశికిరణ్ 10/10



మురారి 10/10



అక్షిత 10/10



చైతన్య 10/10



మానస 10/10



సాహిత్యవర్ధన్ 10/10



నిమ్మి 10/10



నిశిత 10/10



సింధూజ 10/10



సాయికిరణ్ 10/10



జి.రాజు 10/10



గౌస్‌పాష 10/10

సాక్షి, రంగారెడ్డి జిల్లా: పేపర్ లీకులు, టెన్షన్ వాతావరణంలో పరీక్షలు రాసిన పదో తరగతి విద్యార్థులు ఫలితాల్లో సత్తాచాటారు. గతేడాదితో పోలిస్తే.. ఈసారి ఉత్తీర్ణత శాతం కొంత తగ్గినప్పటికీ.. రాష్ట్ర స్థాయిలో పరవాలేదనిపించారు. ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా బాలికలే పైచేయి సాధించడం గమనార్హం. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి మొత్తం 47,551 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, వీరిలో 41,488 మంది (87.25 శాతం) పాసయ్యారు.ఇందులో 974 మంది 10/10 జీపీఏ సాధించారు.24,444 మంది బాలు రు పరీక్షలు రాయగా.. 20,825 మంది (85.19శా తం) ఉత్తీర్ణులయ్యారు. 23,107 మంది బాలికలకు గాను 20,663 మంది (89.42శాతం) పాసయ్యారు.

317 పాఠశాలలు

ప్రభుత్వ గురుకులాలు, పాఠశాలల్లో చదివిన పేద విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో హవా కొనసాగించారు. ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా పోటీపడ్డారు. జిల్లా వ్యాప్తంగా 317 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, వీటిలో 24 స్కూళ్లు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి. 47 మంది 10/10 జీపీఏ సొంతం చేసుకున్నారు. వీరిలో ఏడుగురు జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు ఉండగా, ముగ్గురు మోడల్ స్కూల్, 14 మంది బీసీ వెల్ఫేర్ స్కూల్, ఒకరు మైనార్టీ గురుకుల, 22 మంది సోషల్ వెల్ఫేర్ విద్యార్థులున్నారు.

ప్రైవేటులో 92.88 శాతం ఉత్తీర్ణత

జిల్లా వ్యాప్తంగా 666 ప్రైవేటు స్కూళ్ల నుంచి 16,464 మంది బాలురు, 14,093 మంది బాలికలు పరీక్ష రాయగా.. 15,043 మంది బాలురు, 13,337 మంది బాలికలు ఉత్తీర్ణత సాధించారు. 927 మంది 10/10 జీపీఏ పొందారు. ప్రైవేటు స్కూళ్ల నుంచి మొత్తం 30,557 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా 2,110 మంది ఫెయిల్ కావడం గమనార్హం. తెలుగు, మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టుల్లో ఎక్కువ మంది తప్పినట్లు తెలిసింది.

వందశాతం ఉత్తీర్ణత

జిల్లా వ్యాప్తంగా 24 ప్రభుత్వ పాఠశాలలో వంద శాతం ఫలితాలు సాధించాయి. ఇందులో కవాడిపల్లి, బండరావిర్యాల, ఆకుతోటపల్లి, ఖానాపూర్, ఆలూరు, కొకుంట్ల, తంగెడ్‌పల్లి, అంతారం, నార్సింగి టీఎస్‌ఎస్ డబ్ల్యూ ఫర్ గర్ల్స్, పోచారం, నల్లకంచ టీఎస్‌ఎస్‌డబ్ల్యూఆర్, ఇబ్రహీంపట్నం మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్, ఎంపీహెచ్‌ఎస్ చారుకొండ, ఎక్వాయిపల్లి, కందుకూరు టీఎస్‌డబ్ల్యూఆర్, అందుగుల, అర్కపల్లి, రాజేంద్రనగర్ మైనార్టీ రెసిడెన్షియల్, మన్సూరాబాద్, గాలిదొడ్డి టీఎస్‌ఎస్‌డబ్ల్యూఆర్ గర్ల్స్, రేగడి దోస్వాడ, వెల్జాల, ఖానాపూర్, తలకొండపల్లి ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ ఫర్ బోయ్స్ పాఠశాలలు ఉన్నాయి.

జూన్ 14 నుంచి అడ్వాన్స్‌డ్

వార్షిక పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులతో పాటు పరీక్షలు రాయలేకపోయిన వారి కోసం జూన్ 14 నుంచి 22 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఎగ్జామ్స్ నిర్వహించనున్నారు.పరీక్ష ఫీజు చెల్లింపునకు మే 26 చివరి తేదీగా నిర్ణయించారు. రూ.50 అపరాధ రుసుంతో జూన్ 10వరకు చెల్లించే అవకాశం కల్పించారు. రీ వెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకునే వారి కోసం ఈ నెల 11నుంచి ఎల్బీనగర్ బహదూర్‌గూడ స్కూల్‌లో ప్రత్యేక కౌంటర్ ఓపెన్ చేయనున్నారు. ఉదయం 10.30నుంచి సాయంత్రం 5గంటల వరకు ఇది తెరిచి ఉంటుంది. ఒక్కో పేపర్‌కు రూ.వెయ్యి చెల్లించాలి.

హైదరాబాద్‌కు చేరుకున్న ఐశ్వర్య మృతదేహం



ఐశ్వర్య మృతదేహం

హుడాకాంప్లెక్స్: అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రం అలెన్ పట్టణంలోని సూపర్ మార్కెట్ వద్ద శనివారం జరిగిన దుండగుడి కాల్పుల్లో ఐశ్వర్య మృతి చెందగా.. ఆమె మృతదేహం బుధవారం రాత్రి 10 గంటలకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంది. మృతదేహాన్ని విమానాశ్రయం నుంచి కొత్తపేటలోని ఓమిని ఆస్పత్రికి తీసుకువచ్చి భద్రపరిచారు. గురువారం ఉదయం 6 గంటలకు ఐశ్వర్య మృతదేహాన్ని కొత్తపేట హుడాకాంప్లెక్స్‌లోని స్వగృహానికి తరలిస్తారు. ఆ తర్వాత 9 గంటలకు నాగోలులోని వైకుంఠధామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు బంధువులు తెలిపారు.

‘లక్ష్మీదేవిపల్లి’ సాధనకు ఐక్యకార్యాచరణ

- 21న మహాధర్నా.. ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళన
- పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి
- అఖిలపక్ష, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం



మాట్లాడుతున్న రాఘవాచారి

షాద్‌నగర్‌రూరల్: లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను సాధించే వరకు పోరాటం ఆగదని పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కన్వీనర్ రాఘవాచారి అన్నారు. అఖిలపక్షం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం షాద్‌నగర్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. షాద్‌నగర్ నియోజకవర్గానికి తాగు, సాగునీరు అందించేందుకు లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను నిర్మిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టుపై ప్రకటన చేసి ఏళ్లు గడుస్తున్నా రిజర్వాయర్ నిర్మాణానికి కనీసం పునాది రాయి కూడా పడలేదన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్ష సమావేశంలో కూడా లక్ష్మీదేవిపల్లి ఊసే ఎత్తలేదని మండిపడ్డారు. ఈ విషయమై ప్రభుత్వం స్పందించకుంటే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఐక్యకార్యాచరణ రూపొందిస్తామని ప్రకటించారు. ఈ నెల 21న అఖిలపక్షం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నేతలు అర్జునప్ప, రవీంద్రనాథ్, నర్సింలు, కృష్ణ, నర్సింహులుగౌడ్, తిరుమలయ్య, టీజీ శ్రీనివాస్, వీర్లపల్లి శంకర్, ఎండీ ఇబ్రహీం, నాగరాజు, శ్రీను, ఈశ్వర్‌నాయక్, జంగయ్య, డి.శ్రీనివాస్, ప్రశాంత్, జంగయ్య, బాబర్‌అలీ ఖాన్, శేఖర్, పురుషోత్తంరెడ్డి, జితేందర్‌రెడ్డి, సీతారాం, రాజు, సత్యనారాయణరెడ్డి, రజిత, వెంకటయ్య, రఘు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముహూర్తం ఖరారు



కొంగరకలాన్‌లో ఫాక్స్‌కాన్ కంపెనీ భూమి పూజ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, టీఎస్ఐఐసీ ఎండీ నర్సింహారెడ్డి, తైవాన్ బృందం

- ‘ఫాక్స్‌కాన్’కు 15న భూమి పూజ
- ముఖ్యఅతిథిగా హాజరు కానున్న మంత్రి కేటీఆర్
- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: ఎలక్ట్రానిక్ దిగ్గజం ఫాక్స్‌కాన్ కంపెనీకి కొంగరకలాన్ వేదికైంది.నిన్న మొన్నటి వరకు బెంగళూర్‌లో ఏర్పాటు చేస్తారా..? తెలంగాణను ఎంచుకుంటారా..? అనే ప్రశ్నకు ఫుల్‌స్టాప్ పడింది.రంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగానే ఎలక్ట్రానిక్ కంపెనీ ఏర్పాటు కాబోతోంది.

తైవాన్ ప్రతినిధులతో కలిసి..

ఫాక్స్‌కాన్ కంపెనీ భూమిపూజ ఏర్పాట్లను బుధవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, టీఎస్ఐఐసీ ఎండీ నర్సింహారెడ్డి, తైవాన్ ప్రతినిధి బ్రెయిన్ కోర్, తెలంగాణ ఐటీ, ఎలక్ట్రానిక్స్ ప్రతినిధి సుజయ్ తదితరులు పరిశీలించారు. ఈ నెల 15 నిర్వహించే భూమిపూజ కార్యక్రమానికి మంత్రి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. తైవాన్ పద్ధతుల్లో పూజలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాల్లో మన దేశ, ప్రాంత ప్రజాప్రతినిధులు పాల్గొనబోరని తెలుస్తోంది. అనంతరం నిర్వహించే కార్యక్రమంలో ఇరు దేశాల ప్రతినిధులు పాల్గొంటారు. ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పూజలు కొనసాగుతాయి. కొంగరకలాన్‌లోని 300 సర్వే నంబర్‌లో 196 ఏకరా విస్తీర్ణంలో కంపెనీ ఏర్పాటు కానుంది. రూ.3,500 కోట్ల పెట్టుబడితో వస్తున్న కంపెనీలో ఆపిల్, స్మార్ట్ ఫోన్ల విడి భాగాలు, ఇతర పరికరాలు తయారవుతాయి.

ఏడాదిలో అందుబాటులోకి..

పనులు ప్రారంభించిన ఏడాదిలోపు ఫాక్స్‌కాన్ కంపెనీ జాతికి అందుబాటులోకి రానుంది. ఉత్పత్తులు ప్రారంభంకానున్నాయి. ఇప్పటికే పనులు జోరుగా సాగుతున్నాయి. తైవాన్ ప్రతినిధులే దగ్గరుండి అక్కడి దేశం కాంట్రాక్టర్ల చేత పనులు చేయిస్తున్నారు. ఫాక్స్‌కాన్ కంపెనీ అందుబాటులోకి వస్తే ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి లభించే అవకాశం ఉంది.

ప్రతీ గ్రామానికి జెడ్పీ నిధులు

- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అనితారెడ్డి
- చిన్నతూప్ర, దుబ్బచర్లలో పనుల పరిశీలన



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి

మహేశ్వరం: మండల పరిధిలోని చిన్నతూప్ర, దుబ్బచర్ల గ్రామాల్లో జెడ్పీ నిధులతో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను బుధవారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి పరిశీలించారు. సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల్లో నాణ్యత పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలు వచ్చే విధంగా ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ఎక్కువ మంది కూలీలు పనులు చేస్తే గ్రామానికి ఎన్‌ఆర్‌జీఈఎస్ నిధులు అధికంగా వస్తాయన్నారు. ప్రతీ గ్రామానికి జెడ్పీ నిధులు కేటాయించి, అభివృద్ధి పనులు చేపడుతామని స్పష్టంచేశారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నర్సింహ, చిన్న తూప్ర, దుబ్బచర్ల సర్పంచ్‌లు కొండ రఘుపతి గౌడ్, స్లీవారెడ్డి, దుబ్బచర్ల, కోళ్లపడకల్ ఎంపీటీసీ సభ్యులు సువర్ణ, హన్మగళ్ల చంద్రయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అంగోత్ రాజు నాయక్, రామిరెడ్డి, అంజయ్య గౌడ్, సంతోష్‌గౌడ్, రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తికి ఏడేళ్ల జైలు

కేశంపేట: భార్యను వేధింపులకు గురిచేసి, ఆమె ఆత్మహత్యకు కారణమైన వ్యక్తికి షాద్‌నగర్ న్యాయస్థానం ఏడేళ్ల జైలు శిక్ష, రూ.25 వేల జరిమానా విధించిందని పోలీసులు తెలిపారు. దత్తాయిపల్లి గ్రామానికి చెందిన తట్టెపల్లి వెంకటేశ్ భార్య అనూష(25) భర్త వేధింపులు భరించలేక 2020 సంవత్సరంలో ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషయమై అప్పట్లో కేసు నమోదైంది. విచారణ చేపట్టిన న్యాయస్థానం వెంకటేశ్‌ను దోషిగా తేల్చి, పైశిక్ష విధించింది.



జలమండలి తీరును నిరసిస్తూ కార్పొరేటర్ నిరసన

వనస్థలిపురం: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలో పలు కాలనీలలో డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని ఏడాది కాలంగా చెప్తున్నా జలమండలి అధికారులు పట్టించుకోవడం లేదని కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆరోపించారు. జలమండలి అధికారుల తీరును నిరసిస్తూ బుధవారం ఆయన పలు కాలనీల ప్రజలతో కలిసి వనస్థలిపురం ప్రశాంత్‌నగర్‌లోని జీఎం కార్యాలయంలో నేలపై బైఠాయించి నిరసన తెలిపారు. బతుకమ్మ కుంట వద్ద డ్రైనేజీ వ్యవస్థ కోసం తవ్వకాలు జరిపి పనులు చేపట్టకపోవడంతో రాత్రివేళ వాహనదారులు గుంతల్లో పడి గాయాలపాలవుతున్నారని తెలిపారు.

బహిరంగ హెచ్చరిక ప్రకటన

తేది:10-05-2023

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు అయిన శ్రీ గోలెపు శివానంద్ S/o Late శ్రీశైలం, R/o మెయిన్‌రోడ్, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా గారికి సర్వే నెం. 30/అ8/2 లో ఎ.00-04 గుంటలు, సర్వే నెం. 31/అ/1-రూ/2/1 లో ఎ.00-05 గుంటలు సోలిపూర్ గ్రామ శివారు, ఫరూఖ్‌నగర్ మం, రంగారెడ్డి జిల్లా పరిధిలో పై [illegible]

sd/- B.ANJAIAH
Advocate/Notary
Opp: Court Building, Shadnagar, Cell: 9848376749

రిజిస్ట్రేషన్ సమస్యకు పరిష్కారం

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



కన్వీనియన్ డీడ్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

చంపాపేట: ఎల్‌బీనగర్ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లలో దశాబ్దాల తరబడి పెండింగ్ ప్లాట్లు, ఇళ్ల క్రమబద్ధీకరణ సమస్యకు జీఓ 118 తో శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. చంపాపేట డివిజన్ పరిధిలోని శుభం ప్యాలెస్‌లో బుధవారం తహసీల్దార్లు, సబ్ రిజిస్ట్రర్లతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసి బాధిత కాలనీ వాసులకు జీఓ 118 పై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కన్వీనియన్ డీడ్‌లోని షెడ్యూల్ ఆఫ్ ప్రాపర్టీ ఆప్షన్‌లో 118 జీఓ ప్రకారం ఇంటి నెంబరు, ప్లాట్ సరిహద్దుదారుల పేర్లు ఉండాల్సిన అవసరం లేదని, వాటి వివరాలు కూడా తప్పని సరిగా ఉండాలి అనుకునే వారు ఫామ్–32 దరఖాస్తులో పూర్తి వివరాలను పొందుపరచి బాధిత కాలనీ పరిధిలోని ఎంఆర్‌ఓ ఆఫీస్‌లో ఇవ్వాలన్నారు. పెండింగ్ రిజిస్ట్రేషన్ సమస్యలను ఎదుర్కొంటున్న కొన్ని ఇళ్లు, ప్లాట్లను అధికారులు ఇప్పటికే క్షేత్రస్థాయిలో పరిశీలించారని వారికి ఇప్పటికే కన్వీయాన్స్ డీడ్ అందించటం కూడా జరిగిందన్నారు. వెరిఫికేషన్ పూర్తయి డిమాండ్ నోటీసులు రానివారు ఆందోళన చెందకుండా ఈ–సేవ, మీ–సేవలో పరిశీలించుకోవాలని సూచించారు. సబ్ రిజిస్ట్రర్లు మధుసూధన్‌రెడ్డి, జహంగీర్, నాయకులు నల్లా రఘుమారెడ్డి, గౌతంరెడ్డి, ఉప్పల్, సరూర్‌నగర్, హయత్‌నగర్ మండల పరిధిలోని బాధిత కాలనీ వాసులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

వనస్థలిపురం: విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఎస్ఎస్ రోలర్ అండ్ ఇన్‌లైన్ హాకీ క్లబ్ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో బుధవారం వనస్థలిపురంలోని స్కేటింగ్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో ఇన్‌లైన్ హాకీ ఇండియా జట్టుకు ఎంపికైన విద్యార్థుల అభినందన సభకు ఆయన హాజరై మాట్లాడారు. క్లబ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు టంగుటూరి నాగరాజు ప్రోద్బలంతో వనస్థలిపురంలో స్కేటింగ్ గ్రౌండ్‌ను అభివృద్ధి చేసుకోవడం జరిగిందని ఇక్కడ శిక్షణ పొందిన ఐదుగురు విద్యార్థులు శ్రీమాన్, నందిత, శ్రీపత్, సాయిచంద్ర, తన్మయ్ ఇండియా జట్టుకు ఎంపిక కావడం హర్షనీయమన్నారు. జిట్టా రాజశేఖర్‌రెడ్డి, చింతల రవికుమార్, ఆనంద్‌రాజ్, రాజిరెడ్డి, కోచ్‌లు సత్యం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నీవు లేకున్నా..

నిన్ను మరువదు ఈ పాఠశాల..

- ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో టెన్త్ విద్యార్థి మృతి
- పదో తరగతి ఫలితాల్లో పాఠశాల టాపర్‌గా హనన్య విజ్ఞాన్



విజ్ఞాన్ (ఫైల్)

కందుకూరు: ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన ఓ విద్యార్థి పదో తరగతి ఫలితాల్లో పాఠశాల టాపర్‌గా నిలిచాడు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని లేమూరు గ్రామానికి చెందిన డేవిడ్ కుమారుడు హనన్య విజ్ఞాన్ అదే గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి చదివి పరీక్షలు రాశాడు. ఏప్రిల్ 20న లేమూరు – గూడూరు చౌరస్తా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ అదే రాత్రి చనిపోయాడు. కాగా బుధవారం వెలువడిన పదో తరగతి ఫలితాల్లో 9 జీపీఏ మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచాడు. దీంతో గ్రామస్తులు, తోటి విద్యార్థులు హనన్య విజ్ఞాన్‌ను గుర్తు చేసుకొని కంటతడి పెట్టారు.

శభాష్.. సాత్విక, సాయినిఖిత



విద్యార్థులను సన్మానించిన లక్ష్మీనర్సింహారెడ్డి

ఇంటర్‌లో ప్రతిభ చాటిన విద్యార్థినులకు సన్మానం

కడ్తాల్: తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్(పటాన్‌చెరువు, హయత్‌నగర్)కళాశాలల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యనభ్యసించి అత్యుత్తమ మార్కులు సాధించిన, కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన సాత్విక (467/470), సాయినిఖిత (458/470)ను బుధవారం ఘనంగా సన్మానించారు. కడ్తాల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సాత్విక, సాయినిఖితతో పాటు వారి తల్లిదండ్రులను సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఆంజనేయులు, సంతోష, చిట్టెమ్మ, రవి, రైతుబంధు గ్రామ అధ్యక్షుడు నర్సింహ, ఉపసర్పంచ్ రామకృష్ణ, సింగిల్ విండో డైరెక్టర్ సేవ్యానాయక్, కార్యదర్శి రాఘవేందర్ ఉన్నారు.

భట్టి యాత్రకు అదే ఆదరణ



పహాడీషరీఫ్ మీదుగా కొనసాగిన భట్టి పాదయాత్రలో కాంగ్రెస్ నేతలు

పహాడీషరీఫ్: సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర బుధవారం పహాడీషరీఫ్‌లో కొనసాగింది. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సుల్తాన్‌పూర్ చౌరస్తా నుంచి ఉదయం మొదలైన యాత్ర ఆర్‌సీఐ రోడ్డు, ఏరో సిటీ, పహాడీషరీఫ్ మీదుగా మధ్యాహ్నం మామిడిపల్లి చౌరస్తాకు చేరుకుంది. పహాడీషరీఫ్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలకు అభివాదం చేస్తూ భట్టి ముందుకు కదిలారు. మధ్యాహ్న భోజన విరామం అనంతరం తిరిగి మామిడిపల్లి మీదుగా శంషాబాద్ బయల్దేరారు. డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, బడంగ్‌పేట్ మేయర్ చిగురింత పారిజాత, పార్టీ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, చిగురింత నర్సింహారెడ్డి, అమరేందర్‌రెడ్డి, మస్న రవికుమార్, మహ్మద్ అబ్దుల్ పాల్గొన్నారు.

సుప్రీం కోర్టు బార్ సభ్యుడిగా జగన్



జగన్‌గౌడ్

ఆమనగల్లు: సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ సభ్యునిగా మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లికి చెందిన జగన్‌గౌడ్ బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. కొన్నేళ్లుగా ప్రైవేటు ఆస్పత్రుల బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా జగన్ బాధితుల పక్షాన అనేక పోరాటాలు చేశారు. ఇటీవల న్యాయవాద కోర్సు పూర్తి చేసిన ఆయన తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ సభ్యుడు కాగా, ప్రస్తుతం సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ సభ్యునిగా నియమితులయ్యారు. పేదల పక్షాన ఉంటానని జగన్‌గౌడ్ అన్నారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

శంకర్‌పల్లి: విద్యుత్ షాక్‌తో బుధవారం గేదె మృతి చెందింది. మండలంలోని టంగటూరుకు చెందిన అడివయ్య తన గేదును పొలం వద్ద కట్టేశాడు. మధ్యాహ్నం వీచిన గాలులకు విద్యుత్ తీగలు తెగి పడడంతో గేదె మృతి చెందింది. సుమారు లక్ష రూపాయలు నష్టం జరిగిందని బాధిత రైతు తెలిపాడు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



అబ్దుల్లాపూర్‌మెట్: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు... బాటసింగారం పోలీస్ చెక్‌పోస్ట్ సమీపంలో వ్యక్తి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు బుధవారం పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతుడి వయస్సు 45 నుంచి 50 సంవత్సరాలు ఉంటుందని, స్థానికంగా చెత్త కాగితాలు సేకరించేవాడని తెలిసింది. అనారోగ్యం వల్ల చనిపోయి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు.

బీజేపీ దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా శేఖర్



శేఖర్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

కందుకూరు: బీజేపీ దళితమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని పులిమామిడికి చెందిన ఏ శేఖర్ నియమితులయ్యారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బీ నర్సింహారెడ్డి నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అశోక్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి, దళిత మోర్చా జిల్లా నాయకుడు రాములు, పార్టీ జిల్లా నాయకుడు సత్తిరెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు చెన్నారెడ్డి, మండల కార్యదర్శి రఘునందన్, నర్సింహ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించాలి

చాదర్‌ఘాట్: ఓల్డ్‌మలక్‌పేట డివిజన్ మున్సిపల్ కాలనీలోని ప్రభుత్వ స్థలం కబ్జా కాకుండా పరిరక్షించాలని ఉదయ్‌నగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోషియేషన్ ప్రతినిధులు కోరారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీను, విజయ్‌కుమార్, సలీ, అమర్‌నాథ్‌గౌడ్, రత్నాకర్ మాట్లాడారు.

మహిళాభివృద్ధికి ప్రభుత్వ కృషి భేష్



మహిళా సంఘాల సభ్యులతో ఉత్తరప్రదేశ్ బ్యాంకు అధికారులు

ఉత్తరప్రదేశ్ బ్యాంక్ అధికారుల కితాబు

షాద్‌నగర్ రూరల్: రాష్ట్రంలో మహిళాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు భేషుగ్గా ఉన్నాయని ఉత్తరప్రదేశ్ బ్యాంక్ అధికారులు కితాబిచ్చారు. బుధవారం ఎన్ఐఆర్‌డీ శిక్షణలో భాగంగా డీఆర్‌డీఓ పీడీ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్ బ్యాంక్ అధికారుల బృందం సభ్యులు ఫరూఖ్‌నగర్ మండలం అన్నారం గ్రామాన్ని సందర్శించారు. మహిళా సంఘాల సభ్యులు స్త్రీనిధి రుణాలతో ఏర్పాటు చేసుకున్న కుటీర పరిశ్రమలు, రుణాల చెల్లింపుల గురించి తెలుసుకున్నారు. అనంతరం డీఆర్‌డీఓ పీడీ ప్రభాకర్ మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించినప్పుడే దేశం ప్రగతి పథంలో పయనిస్తుందన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ మేనేజర్లు స్వర్ణలత, బాల్‌రాజ్, నర్సింహ, మండల సమాఖ్య అధ్యక్షురాలు అనురాధ, కార్యదర్శి చంద్రమణి, ఏపీఎం నగేష్ పాల్గొన్నారు.

'కంటి వెలుగు' నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి



కంటి వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న డాక్టర్ జయలక్ష్మి

షాద్‌నగర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంపై నిర్లక్ష్యం వహించరాదని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి సిబ్బందికి సూచించారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్‌లో బుధవారం నిర్వహించిన కంటి వెలుగు శిబిరాన్ని జయలక్ష్మి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. అంధత్వ నివారణకు సీఎం కేసీఆర్ ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ శిబిరాల్లో 18ఏళ్ల పైబడిన వారు ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకోవచ్చని తెలిపారు. దృష్టి లోపం ఉన్న వారికి అద్దాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కంటి సమస్యలు తీవ్రంగా ఉన్న వారికి హైదరాబాద్‌లోని సరోజినీ ఆస్పత్రికి రెఫర్ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శరత్‌బాబు, ఎంఈఓ కృష్ణ, డాక్టర్ హరికిషన్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, సీహెచ్‌ఓ చిట్టిబాబు, హెల్త్ సూపర్‌వైజర్ రవికుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బ్రహ్మోత్సవాలు



ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తున్న భక్తులు

తలకొండపల్లి: మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవ వేడుకలు, బ్రహ్మోత్సవాలు బుధవారం అంరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. వేద పండితుల మంత్రోచ్ఛారణాల మధ్య బాజాభజంత్రీలు మేళాతాళాలు చప్పుళ్లతో ఉత్సవ విగ్రహాలను గ్రామ ప్రధాన కూడలి మీదుగా ఊరేగించి, లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణం వద్దకు తీసుకువెళ్లారు. విగ్రహాలకు జలధివాసం, ధాన్యధివాసము, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో అఖండదీపారాధన, మంగళారతి, అంకురార్పణ, అభిషేకం, యాగశాల ప్రవేశం, దేవతాహ్వానం, తీర్థప్రసాదగోష్ఠి, తదితర ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటేశ్, సర్పంచ్ లలిత, జ్యోతయ్య, ఉపసర్పంచ్ అనిల్, అశోక్, బుచ్చిబాబు, గోపాల్, శ్రీశైలం, ఈశ్వర్, బాస్కర్, అనిల్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం మంటగలిసిన వేళ..

- రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి
- మృతదేహాన్ని అడ్డుకున్న ఇంటి యజమాని



యాచారంలో లింగం అంత్యక్రియల కోసం నిర్మించిన తాత్కాలిక షెడ్డు

యాచారం: మానవత్వం మంటగలిసింది. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుడి మృతదేహాన్ని తన ఇంట్లోకి తీసుకొచ్చేందుకు యజమాని నిరాకరించాడు. ఈ సంఘటన యాచారంలో బుధవారం చోటుచేసుకుంది. వివరాలు.. గ్రామానికి చెందిన గడల లింగం(35) మంగళవారం హైదరాబాద్ నుంచి బైక్‌పై స్వగ్రామానికి వస్తూ గునుగల్ అటవీ ప్రాంతంలో వాహనం ఢీకొనడంతో మృతి చెందిన విషయం తెలిసిందే. క్లౌరశాల నడుపుతూ జీవనం సాగిస్తున్న లింగం.. అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాడు. అయితే.. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన లింగం మృతదేహాన్ని అద్దె ఇంటికి తీసుకొచ్చేందుకు యత్నించగా.. యజమాని అడ్డుకున్నాడు. దీంతో చేసేదేమి లేక సర్పంచ్ ముదిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఎంపీపీ కొప్పు సుకన్య భర్త, బీజేపీ దళితమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు బాషా, గ్రామ పెద్దలు ముందుకొచ్చారు. మొండిగౌరెల్లికి వెళ్లే దారిలో తాత్కాలిక షెడ్డును నిర్మించి లింగం అంత్యక్రియలు ప్రక్రియను పూర్తి చేశారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

■ 2999/-కే గజం, యాదాద్రి–జనగాం దగ్గర న్యూవెంచర్ 121, 242, 605 గ॥ సైజు ప్లాట్లు అమ్మబడును. క్లియర్ టైటిల్, స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్ :8309376230 [H-781204]

■ సం॥నికి 10వేలు ఆదాయం 10సం॥లు రోడ్డు ప్రక్కన 200గ॥లు ఫ్రీ. కనిగిరి దగ్గర కొరుకొండ మేద రమెట్ల హైవేకి దగ్గర్లో ఎకరం 18లక్షలు. 400 ఎర్ర చందనం చెట్లుతో కోట్ల ఆదాయం. 6281123084 [G-6911]

FLAT FOR SALE

■ 1600 Sft. 3BHK, 1St Floor, అనుపమ నగర్, Opp.: అనుపమ నగర్ కమ్యూనిటి హాల్, హస్తినాపురం, 99 లక్షలు సంప్రదించండి 8282828296. [H-797472]

LAND FOR SALE

■ 2 Acres - 28 Guntas Land with Boundary Wall Available For Sale At Cheeriyala Service Road, Near Keesara ORR No Brokers, No Middle Man. Ph : 8801057873. [HA-5349]

PLOT FOR SALE

■ షాద్‌నగర్@రాజాపూర్ దగ్గర, 0% ఇంట్రెస్ట్‌తో 30 నెలల EMI తో అన్ని డెవలప్‌మెంట్స్ 147 గజాలMUDA=(HMDA)లేఔట్‌లో ఓపెన్ Plots కలవు.ఫ్రీ సైట్ విజిట్. ఫోన్: 9949695027. [HA-133]

■ బెంగుళూరు హైవే షాద్‌నగర్ దగ్గర 104 ఎకరాల మెగా ఫ్రూట్స్ ఫాం ల్యాండ్ అందమైన వెంచర్‌లో పోలెపల్లి SEZ ప్రక్కన 2 మరియు 5 గుంటల ప్లాట్లు కలవు. గజం 6499/- ఫిక్స్‌డ్. బై బ్యాక్ ఆఫర్ కలదు. సంప్ర: 9666695886 [G-3076]

■ VJA, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. గన్నవరం, బందర్ రోడ్డు, కంచికచర్ల దగ్గర శ్రీగంధం మొక్కలతో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 17,500. సంప్ర : 99668 71039 [B-31]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దని, పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Services

■ Independent House, Apartments, Flats, పై Private Finance & Personal Business, Housing, Mortgage Loans Banks నుండి ఇప్పించబడును. Ph: 7981878405. [H-797528]

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-797532]

BUSINESS OFFER

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్ పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు 100% తిరిగి కొనుగోలు ఒప్పందం, ఫోన్: 9310515624, 8800496710 [DA-36266]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, B. Mallesha S/o B. Narsimha R/o H.No. 1-16/1, Narapally, Ghatkesar Mandal, M.M.Dist, Telangana. Have changed my name to Bhupathi John Mark [HA-102]

■ I, Chebrolu Hema Durga R/o H.No: 18-13-100/10/A/1, Bandlaguda, Hyderabad, Telangana - 500005. Changed my name to Ayesha Fatima. [HA-1422]

■ I, TOKKALA SATYAIAH S/o. Tokkala Mallaiah, aged about 55 years, R/o. H.No. 2-52/1, Ghanapur M Gramam, Macha reddy Mandal, Ghanpur, Nizama bad, Telangana – 503111. Changed my name To Thokala Narayana, for all future purposes vide affidavit No. 34AA 407264 dt.24-04-2023 [HA-154]

LOST

■ I, Syed Siddiq Ahmed, S/o. Syed Ahmed Mohiuddin, R/o. HNo: 3-205. Aditya Nagar, New Hafeezpet, Seri Lingampally Mandal, R.R Dist 500049. TS. I have Lost my passport bearing No:V5192263 if found pls Call 8801615954. [H-781590]

OLD AGE HOME

■ మీఃస్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులలో ఉన్నా వారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd సంప్ర: 9949520296/7981467036/6281127224. [H-781614]

Wanted

■ ఆఫీస్‌లో వర్క్ చేయుటకు స్త్రీలు కావలెను. తెలుగు, హిందీ రావలెను. పార్ట్/ఫుల్ టైం కలదు. మలక్‌పేట్ టీవీ టవర్. 8077683039 [H-796781]

■ అమీర్‌పూర్ & కూకట్‌పల్లి లో 12 గం. పనిచే॥ A.S.O. & సెక్యూరిటీ గార్డ్స్ కావలెను & లేడి సెక్యూరిటీగార్డ్స్ జీతం: 12-15వేలు+ రూం సౌకర్యం కలదు. సంప్ర: 9100051847/848/844 [H-797589]

■ డైరెక్ట్ హోటల్ జాబ్స్, ఫీజ లేదు, హైదరాబాద్‌లోని 5 స్టార్ హోటల్స్‌లో పనిచేయుటకు క్యాటరింగ్ బాయ్స్ కావలెను. జీ: 12-18K రూమ్+ఫుడ్ ఫ్రీ. ఐడి కన్సల్టెన్సీ కాదు. Age: 18-30. Ph: 9618698546 [H-797533]

■ Sai Jayani కార్పొరేట్ సర్వీస్ నందు హైదరాబాద్ లోని చందానగర్, గచ్చిబౌలి, ఖర్మన్‌ఘాట్, బంజారా హిల్స్, బోయిన్‌పల్లి, నాగోల్, మెహిదీపట్నం, ఎర్రగడ్డ నందు పనిచేయుటకు కొరియర్ బాయ్స్, సూ॥వైజర్స్ కా॥ 87126 05552, 91779 74906 [O-785203]

■ NGO ఆర్గనైజేషన్ దిల్‌సుఖ్ నగర్, లేడీ టెలికాలర్స్ కావలెను. వయస్సు: 35సం॥ లోపు, జీతం: 15,000/- + ఇన్సెంటివ్స్. ఫోన్ : 9666536627, 8121456580 [H-796900]

■ లేడీ టెలికాలర్ కావలెను ఆఫీస్ Near by Yousufguda. జీతం: 10,000/- సంప్రదించండి 9063504941. [H-797473]

■ లాండ్రీ సర్వీస్‌లో ఇస్త్రీ దుస్తులు Ironing చేయుటకు మనుషులు కావలెను. జీ. 16,000/-+టిఫిన్+ భోజనం + వసతి. సంప్రదించండి 8897754655. [H-797474]

■ వెంటనే కావలెను. పెట్రోల్ బంకులో పనిచేయుటకు Exp./ సేల్స్ మెన్, హెల్పర్ కావలెను. మంచి జీతం: R.P. రోడ్, Sec-Bad & బోయిన్‌పల్లిలో కావలెను. ఫోన్.6301138273, 8008082516. [H-778989]

■ శ్రీ సాయి హోం కేర్ 24/7 మా వద్ద వుండి మంచం మీద ఉన్న వృద్ధులకు సేవ చేయటానికి, పిల్లలను చూడటానికి పని వారు కావలెను. ఫోన్ : 9533909627, 9494071023 [H-793681]

■ టెలికాలర్స్, రిసెప్షనిస్ట్: 10th, ITI, BE, BTK, MBA, MCA, వీడియో ఎడిటింగ్, కలెక్షన్ MKTG స్టాఫ్, డ్రైవర్లు, హెల్పర్లు, సూ॥వైజర్స్, ఆయాలు, జీ. 10-20K+ ఫ్రీ హాస్టల్. ఫోన్ : 9505261777 [H-797625]

■ మా కంపెనీ నందు వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా పార్ట్ టైమ్/ఫుల్ టైమ్‌తో మెటీరియల్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000 + ఇన్సెంటివ్స్. 8341371684 [G-786222]

■ హాస్పిటల్ క్యాంటీన్‌లో పనిచేయుటకు బాయ్స్ కావలెను. జీతం: 12వేల వరకు. ఉచిత వసతి+ భోజనం. వివేకానంద హాస్పిటల్ క్యాంటీన్, CM క్యాంప్ ఆఫీస్ ప్రక్కన, సోమాజిగూడ. ఫోన్ : 9247192984 [H-793425]

■ లేపాక్షి హెల్త్‌కేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను ఫ్రీ వసతి+భోజనం. జీ: 18K ఏజెంట్ కమీషన్ 6K. ఫోన్: 9640400073. [HA-148]

■ మాదాపూర్ లోని రియల్ కం॥కి Female టెలికాలర్స్, P. సెక్రటరీ కావలెను, Qly: 10th-Degree. Age: 18 to 35yrs. Sal: 12K-25K, Good Communication Required. Ph: 9948453222 [H-796779]

■ గూగుల్ పే బిజినెస్ On Board చేయుటకు మార్కెటింగ్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q:10th-Degree, Sal:25Kto35K. (మదీనాగూడ, మియాపూర్, కూకట్‌పల్లి, KPHB). ఫోన్: 7989746407. [H-797530]

■ Work From Home in MNC, Training and Support System Provided. Any Back Ground People Can Work with us. WhatsApp: Name, Age, Qly. Ph: 7013794440 [HA-93216]

■ Require Marketing Executives/Service Engineers with 1-2Yrs. Exp. 2 Wheeler Must. Preble Area Kukatpally Upto Miyapur, Salary Nego. Ph: 9390181109 /08 [HA-10773]

■ Work From Home in MNC, Training and Support System Provided, Any Back ground People Can Work with us. Whats App: Name, Age, Qly. Ph: 9603221166. [HA-101]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్ 3+2 3 ప్రకటనలకు చెల్లించండి 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

జోన్ సెంటర్స్

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజిగిరి	9505507562
చిక్కడపల్లి	9010188892	మెహిదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు: 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్ -34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453